మరో ప్రజా సంకల్పం

శుక్రవారం, 09 అక్టోబరు 2026 | Evening News Bulletin | పేజీలు : 4

ప్రతి రోజూ సాయంత్రం మరో ప్రజాసంకల్పం ఈ-పేపర్‌లో వచ్చే సమాచారం కోసం ఈ QR కోడ్‌ను స్కాన్ చేసి వాట్సాప్ ఛానల్‌లో జాయిన్ అవ్వండి.

> వివేకాను ఒక్కసారి హత్య చేస్తే.. ఆయన మరణాన్ని అడ్డుపెట్టుకుని చంద్రబాబు పదేపదే రాజకీయ హత్య చేస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఓవైపు హత్య కేసులో నిందితులు.. మరోవైపు ఈడీ, సీబీఐ.. ఇంకోవైపు వివేకా కుటుంబ సభ్యులు.. ఇలా మూడు వైపులా చంద్రబాబు మూడు ముక్కలాట ఆడుతున్నారన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. హత్య కేసులో ట్రయల్ పూర్తిచేసి దోషులకు శిక్ష పడేలా చూడాల్సింది పోయి, రాజకీయ కక్షసాధింపునకు వాడుకుంటున్నారని వైయస్సార్ సీపీ మండిపడింది. వైయస్ అవినాష్‌రెడ్డికి ఈడీ నోటీసుల నేపథ్యంలో సునీత దంపతులు చంద్రబాబును కలవడం, అంతకుముందు హత్య కేసులో నిందితుడు దస్తగిరి తన భార్యతో కలిసి టీడీపీ కార్యాలయంలో బాబును కలవడం దేనికి సంకేతాలు? అని నిలదీసింది. చంద్రబాబు కుమ్మక్కు, కుట్ర రాజకీయాలపై రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశమైంది.



పదేపదే వివేకా హత్య!

కుమ్మక్కు రాజకీయాలతో మరణం తర్వాత కూడా మళ్లీమళ్లీ వివేకా హత్య

ఓవైపు హంతకులు, మరోవైపు ఈడీ, సీబీఐ, ఇంకో వైపు కుటుంబసభ్యులు

వివేకా హత్య కేసుతో చంద్రబాబు మూడు ముక్కలాట

- వెన్నుపోటు బాబు కనుసన్నల్లోనే ఈ కేసు దర్యాప్తు
- ట్రయల్ చేసి, దోషులకు శిక్ష వేయాల్సింది పోయి రాజకీయాలకు వాడకం
- అవినాష్ రెడ్డికి ఈడీ నోటీసుల నేపథ్యంలో వెంటనే సీఎంను కలిసిన సునీత
- దర్యాప్తు సంస్థలను, ఈడీని ఆడిస్తున్నది బాబేనని తేటతెల్లం
- టీడీపీ ఆఫీసులో బాబును కలిసిన ప్రధాన ముద్దాయి దస్తగిరి
- తానే గొడ్డలితో చంపానంటూ టీవీ లైవ్‌లో మాట్లాడిన దస్తగిరి
- మరోవంక తాను రాజకీయాల్లోకి వస్తానంటున్న రెండో నిందితుడు సునీల్ యాదవ్
- దస్తగిరి, నీల్ యాదవ్‌లకు ఆదినుంచీ టీడీపీ అండదండలు, భద్రత
- కడప జిల్లాలో వీళ్ల దందాలు, సెటిల్‌మెంట్లకు అంతేలేదు
- ఒకప్పుడు పూట భోజనానికీ ఇబ్బంది పడేవీళ్లు.. ఇవాళ కాన్వాయ్‌ల్లో షికార్లు
- తామే హత్యచేశామని చెప్పినవారి బెయిల్‌నూ వ్యతిరేకించని వివేకా కుమార్తె
- పైగా సునీత బాగా పోరాడుతున్నారంటూ ఇద్దరు నిందితుల పాగడ్తలు
- విష రాజకీయాలకు చిరునామాగా మారిపోయిన వివేకా కేసు
- చంద్రబాబు కుటిల రాజకీయాలతో మరణం తర్వాత కూడా రోజూ హత్యకు గురవుతున్న వివేకా

వివేకా హత్యపై ఇంకెన్నాళ్లో క్షుద్ర రాజకీయాలు?

మాజీ మంత్రి వైయస్ వివేకానందరెడ్డి హత్య కేసు కుట్ర రాజకీయానికి కేంద్ర బిందువైంది. ఈ కేసు చుట్టూ చోటుచేసుకుంటున్న రాజకీయ పరిణామాలు అనేక ప్రశ్నలకు తావిస్తున్నాయి. ముఖ్యంగా వివేకానందరెడ్డి కుమార్తె వైయస్ సునీత దంపతులు అక్టోబరు 7న ముఖ్యమంత్రి చంద్రబాబును కలిశారు. ఇటీవల ఇదే చంద్రబాబును టీడీపీ కార్యాలయంలో వివేకా హత్య కేసులో నిందితుడైన దస్తగిరి తన భార్యతో కలిసి సమావేశమయ్యారు. తాజాగా సునీత దంపతుల భేటీ.. ఈ రెండు పరిణామాలను కలిపి చూస్తే వివేకా కేసు వెనుక రాజకీయ ప్రయోజనాలున్నాయనే అనుమానాలు బలపడుతున్నాయి. ఒకవైపు వివేకా హత్య కేసులో నిందితులుగా ఉన్న వ్యక్తులు, మరోవైపు బాధిత కుటుంబ సభ్యులు చంద్రబాబును వేర్వేరుగా కలవడం కుట్ర రాజకీయాలకు నిదర్శనమని విశ్లేషకులు చెబుతున్నారు.

చంద్రబాబు కనుసన్నల్లోనే వివేకా కేసు దర్యాప్తు

వివేకా కేసును రాజకీయంగా వాడుకుంటున్నారని మరోసారి తేలిపోయింది. చంద్రబాబు కనుసన్నల్లో వివేకా కేసు దర్యాప్తు జరుగుతోందని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ట్రయల్ చేసి, దోషులకు శిక్ష విధించాల్సింది పోయి రాజకీయ ప్రయో జనాలకోసం చంద్రబాబు వాడుకుం టున్నారన్న విమర్శలు వస్తున్నాయి. ఇందులో భాగంగానే వైయస్ అవినాశ్ రెడ్డికి ఈడీ నోటీసుల నేథప్యంలో ఆగమేఘాలపై సునీత దంపతులు చంద్రబాబును కలిశారన్న విశ్లేషణలు వస్తున్నాయి. దర్యాప్తు సంస్థలను, ఈడీని ఆడిస్తున్నది చంద్రబాబేనని మరోసారి తేటతెల్లమైందని విశ్లేషకులు చెబుతున్నారు.

02



ఇటీవల పలుమార్లు చంద్రబాబుని కలిసిన సునీత దంపతులు



గత నెల 8 న సీఎం చంద్రబాబుని కలిసేందుకు మంగళగిరి టీడీపీ ఆఫీస్‌కు వచ్చిన దస్తగిరి దంపతులు







